## బాబుగారు.. హెచ్చరికలతో సరా

**ఒంగోలు, ప్రభాతవార్త**



టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో పలు సూచనలు, సలహాలతో పాటు కొన్ని హెచ్చరికలు కూడా చేశారు. ఆయన వారికి దిశ నిర్ధేశం చేస్తూనే ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో కూడా చెప్పేశారు. అలా కనుక ఉంటే ఆ తరహా ఆరోపణలు వస్తే ఉపేక్షించేది లేదని కూడా పక్కా క్లారిటి ఇచ్చారు. ఇక పార్టీ ఎమ్మెల్యేల పనితీరు, వారు క్షేత్ర స్థాయిలో ఎలా వ్యవహరిస్తున్నారన్నది పూర్తిగా పరిశీలన చేయడానికి ఐదుగురి సభ్యులతో ఏపీ టీడీపీ అధ్యక్షుడు అధ్యక్షతన ఒక కమిటీ వేస్తున్నామని, ఆ కమిటీ ఎవరైనా ఎమ్మెల్యే పార్టీ అధినాయకత్వం చెప్పిన విధంగా బిన్నంగా పని చేసినట్లయితే మాత్రం తొలి హెచ్చరికలను ఆ కమిటీ చేస్తుందని అంటున్నారు. ఆ తరువాత కూడా తీరు మార్చుకోకపోతే అప్పుడు అధినాయకత్వం దృష్టికి విషయం వెళ్తుంది. ఆ మీదట చర్యలు ఉంటాయని బాబు ఖచ్చితంగా చెప్పేశారు. ఇవ్వన్నీ పక్కన పెడితే ఎమ్మెల్యేల వివరాలు అన్ని తన దగ్గర ఉన్నాయని, చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో చెప్పారు. మరో వైపు చూస్తే ఉచిత ఇసుక వ్యవహారంలో గాని, కొత్తగా స్టార్ట్ అయిన లిక్కర్ పాలసీ మేరకు మందు షాపుల వ్యవహారంగా కాని చాలా మంది ఎమ్మెల్యేలు గ్రౌండ్ లెవల్‌లో దందాలు మొదలు పెట్టారని అంటున్నారు. ఎమ్మెల్యేల విషయం గురించి కొన్ని మీడియా సంస్థల్లో కూడా వార్తలు వచ్చాయని చెప్తున్నారు. ఇక పార్టీ అధినాయకత్వానికి కూడా ఈ మేరకు నివేదికలు ఉన్నాయని చెప్తున్నారు. మరి అన్ని తెలిసి కూడా ఇక కమిటీలు, వారి ముందస్తు హెచ్చరికలు ఈ మేరకు నివేదికలు ఉన్నాయని చెప్తున్నారు. తెలిసి కూడా ఇంకా కమిటీలు, వారి ముందస్తు హెచ్చరికలు, ఆ మేరకు కమిటీ ఇచ్చిన నివేదికలు వాటిని అధినాయకత్వం పరిశీలించడం, ఫైనల్ డెసిషియన్లు, ఇంత దాకా అవసరమా అన్న చర్చ అయితే పార్టీలో ఉంది. ఏ పార్టీకైనా ఎమ్మెల్యేలే బలం, వారి వైఖరి భాగాలేనప్పుడు అదే ఇబ్బంది కూడా. వారు మంచిగా ఉంటేనే జనంలో ప్రభుత్వం మీద సానుకూలత కనిపిస్తుంది. వైసీపీ హయాంలో ఎమ్మెల్యేలే ఐదేళ్ల పాటు జనంలో ఉన్నారు. వారు ఏ విధంగా ఉన్నారో చూసి మరి ప్రజలు ప్రభుత్వం మీద ఒక తీర్పు ఇచ్చారు. అది అత్యంత చేదుగా కఠినంగా ఉంది. జగన్ మీద సానుకూలత ఉందో లేదో కాని దిగువన మాత్రం గ్రౌండ్ లెవల్లో వైపీపీ మీద దారుణమైన ప్రజావ్యతిరేకత వచ్చి పార్టీ 11సీట్లకు పరిమితం అయ్యింది. ఇప్పుడు చూస్తే చంద్రబాబు విషయంలో ఎవరికి అపనమ్మకం లేదు. ఆయన ఏడున్నర పదుల 75 సంవత్సరాల వయసులో భాగా కష్టపడుతున్నారని అందరి భావనగా ఉంది. దానికి తోడు ఆయన ఏపీకి మేలు చేయాలనే తపనతో ఉన్నారు. మరి బాబు భాగా ఉంటే సరిపోతుందా అంటే ఆయన పార్టీ ఎమ్మెల్యేలు కూడా భాగా ఉండాలి కదా. కానీ కొందరి విషయంలో ఆరోపణలు అయితే వస్తున్నాయి. వాటిని సరి చేసి ఇప్పటి నుంచే చక్కబెడితేనే పార్టీకి మేలని అంటున్నారు. అలా కాకుండా మెత్తమెత్తగా హెచ్చరికలు చేస్తూ పోతుంటే అదే చివరికి ఇబ్బందిగా మారిన ఆశ్చర్యం లేదని అంటున్నారు. బాబు మాటలతో కాదు చేతలకు దిగాలని అంటున్న వారు ఉన్నారు. మరి అన్ని తెలిసిన అపరచాణ్యుకుడు బాబు ఏ విధంగా ముందుకు అడుగు వేస్తారో వేచి చూడాల్సిందే.

## మేరుగ నాగార్జునకు శుభాకాంక్షలు తెలిపిన పానెం హనిమిరెడ్డి

**అద్దంకి రూరల్, అక్టోబరు 21, ప్రభాతవార్త**



వైసీపీ బాపట్ల జిల్లా అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే మేరుగ నాగార్జున బాపట్లలో సోమవారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పానెం చిన్నహనిమిరెడ్డి తో పాటు అద్దంకి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వైసీపీ నాయకులు, కార్యర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం

**- సంతమాగులూరు కళాశాల విద్యార్థుల తో ర్యాలీ మానవహారం**

**అద్దంకి రూరల్, అక్టోబరు 21, ప్రభాతవార్త**



పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని సోమవారం సంతమాగులూరు లో పోలీసులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ఘనంగా జరిపారు. సంతమాగులూరు సీఐ కె.వెంకట్రావు, ఎస్సై పట్టాభిరామయ్య తమ సిబ్బందితో కలసి సంతమాగులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సంతమాగులూరు జూనియర్ కళాశాల నుండి మండల కేంద్రమైన సంతమాగులూరు ప్రదాన కూడళ్ళగుండా ర్యాతీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌కు చేరుకుని అక్కడ భారీ మానవహారం ఏర్పాటు చేసి పోలీసు అమర వీరుల ను



స్మరించుకుని నిశాలు లర్పించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్రావు పోలీసు అమర వీరుల దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా పలవురు వక్తలు మాట్లాడుతూ ప్రానాలు పణంగా పెట్టి పోలీసులు, దేశ రక్షణ దళాలు నిద్రా హారాలు మాని రక్షణ కల్పించడంవల్లనే భారత పౌరులందరూ స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు అమర వీరుల గురించి వారి త్యాగాల గురించి వివరించారు.

## పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది

**- డీఎస్పీ లక్ష్మీనారాయణ**

**దర్శి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిదని దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పోలీసు అమరువీరుల దినోత్సవం సందర్భంగా దర్శి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులందరూ చనిపోయిన పోలీసులకు నివాళులర్పించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.



ఈ సందర్భంగా డీఎస్పీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజంలో పోలీసులు పాత్ర అమోఘం అని, మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి డీఎస్పీ అయిన లక్ష్మీనారాయణ, దర్శి సీఐ రామారావు, త్రిపురాంతకం సీఐ హాసన్, పొదిలి, టీవీపల్లి, కొనకనమిట్ల, త్రిపురాంతకం, ముండ్లమూరు, తాళ్లూరు, దొనకొండ, కురిచేడు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే దర్శి తహాశీల్దార్ శ్రావణ్ కుమార్, లయన్స్‌క్లబ్ మెంబర్స్, రోటరీ క్లబ్ మెంబర్స్, ఎన్జీవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సు

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మంగళవారం నుంచి నవంబర్ 5వ తేదీ వరకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ ఎస్.నాగలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మల్కాపురం, 24వ తేదీ శివరాంపురం, 26దోసకాయలపాడు, 29 సార్వమిట్ట, 30 శంకరనారాయణపురం, నవంబర్ 5 మాధవరం గ్రామాల్లో జరిగే సదస్సులకు రైతులందరూ హాజరై భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహాశీల్దార్ కోరారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## నేడు జిల్లా స్థాయి బాల,బాలికల సెలక్షన్స్

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని నియోజకవర్గంలోని చెస్, యోగ అండర్ 14, అండర్ 17 బాలురు, బాలికల జిల్లా స్థాయి సెలక్షన్స్ ఒంగోలు మినీస్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ యండి హాజీరా బేగం తెలిపారు. అదే విధంగా కనిగిరి గురువాజీపేట హైస్కూల్‌లో స్కెట్లింగ్ అండర్ 14, అండర్ 17 బాలబాలికలకు సెలక్షన్ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని చెస్, యోగా, స్కెట్లింగ్ క్రీడాకారులను సిద్ధంచేసి ఆయా పాఠశాల నుండి స్టడీ సర్టిఫికెట్లేఉ, డేటాబర్త్ తీసుకుని ఈ సెలక్షన్స్‌కు రావాల్సిందిగా కోరారు.

## ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు త్యాగం చేసిన

# పోలీసు అమర వీరులకు నివాళి

**- సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు రేయింబవళ్లు శ్రమిస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివి**

**- మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి**





**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రజల ప్రాణ, మాన, ధన రక్షణ కోసం తమ ప్రాణాలు ఫణంగా పెట్టి పని చేస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన పోలీసు అమరవీరుల దినోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల స్మార స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు త్యాగం చేసిన పోలీసు అమర వీరులకు నివాళి అర్పిస్తున్నా, వారికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ప్రజల ప్రాణ, మాన, ధన రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి పని చేస్తున్నారు. సమాజమే తమ కుటుంబంగా భావించి సొంత కుటుంబాలకు దూరంగా ఉంటూ రేయింబవళ్లు శాంతి భద్రతల పరిరక్షణకు శ్రమిస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. పోలీసుల మీద నమ్మకంతోనే ప్రజలంతా నిర్భయంగా జీవిస్తున్నారు. పోలీసుల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. '

## పోలీసులు లేని సమాజం ఊహించుకోలేము

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

**మార్కాపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**




పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని, విధి నిర్వహణలో వారు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సోమవారం జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విధులు కత్తి మీద సాము లాంటివని, ప్రాణాపాయ సమయమైన కరోనా ప్రబలిన కాలంలో పోలీసులు చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని తెలిపారు. సీఐ పి.సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించినప్పుడే నేరాలను అదుపు చేయగలుగుతామని అన్నారు. పోలీసు వ్యవస్థ 24/7 పని చేస్తుందని ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కరిస్తూ ఫ్రెండ్లీ పోలీసుగా సిబ్బంది నిలిచారని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర పోలీసు సోదరులకు ఈ సందర్భంగా నివాళులర్పించిన జోహార్లు పలుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ ఎస్సై సైదులు బాబు, అంకమరావు, పోలీసు సిబ్బంది పాల్గొనగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ, సీపీఐ, సీపీఎం, ప్రజా సంఘాల పార్టీల నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.






## ఉచిత ఇసుకపై.. పిల్లిమొగ్గలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో ఇసుకను ఉచితంగా అందించడం ద్వారా భవన నిర్మాణ రంగాన్ని, తద్వారా రియల్ ఎస్టేట్ రంగాన్ని కూడా పరుగులు పెట్టించాలని కూటమి సర్కారు తలపోసింది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి అయితే రాబడి పెరుగుతుందని కూడా అంచనా వేసుకున్నారు. అదే విధంగా పనులు లేక విలవిల్లాడుతున్న భవన నిర్మాణ రంగ కూలీలకు చేతినిండా పని దొరుకుతుందని లెక్కలు వేసుకున్నారు. ఈ క్రమంలో ఉచిత ఇసుక పాలసీని జులై నెలలోనే ప్రకటించి ఆగష్టు నుంచి అమలు చేశారు. అయితే రెండు మాసాలు గడిచిపోయిన ఈ పాలసీ విషయంలో సర్కారు పిల్లిమొగ్గలు వేస్తూనే ఉంది. ముందు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి ఉచిత ఇస్తామని ప్రకటించింది. తరువాత ఎక్కడైనా బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఇక వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఉచితమని, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కాదని పేర్కొంది. తరువాత కొన్ని రోజుల తరువాత మార్చేసింది. దీనికి కారణం ఇసుకలో సిండికేట్లు తయారయ్యారు. దీంతో ఎవరికి ఏది ఉచితంగా అందని పరిస్థితి ఏర్పడింది. ఇక ఆ తరువాత తమ్ముళ్ల ప్రమేయం పెరిగిపోయింది. రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసినా ఇసుకలో తమ్ముళ్ల ప్రమేయం ఇష్టారాజ్యంగా రాత్రి అనకపగలు అనకా తోడేస్తున్నారు. దీంతో వైసీపీ హయాం కన్నా కూడా ఎక్కువగానే ఇసుక ధరలు ఉన్నాయంటూ రాష్ట్ర వ్యాప్తంగా గగ్గోలు పుట్టింది. దీనిని వైసీపీపై నెట్టేందుకు అవకాశం లేని విధంగా సోషల్ మీడియాలోనూ ప్రచారం జరిగింది. దీంతో ఇలా ప్రచారం చేసిన వారిపై కేసులు పెట్టాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. చివరికి ఇలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నది కొందరు తెలుగు తమ్ముళ్లే అని గుర్తించారు. దీంతో దానిని వెనక్కి తీసుకున్నారు. ప్రస్తుతం సీనరేజ్‌ని రద్దు చేశారు. జీఎస్టీ రద్దు చేశారు. కేవలం ఇసుక రవాణాకు డబ్బులు తీసుకుంటామని చెప్పారు. సమీపంలోని వారు ఉచితంగా తీసుకువెళ్ళవచ్చని తెలిపారు. ఇక వాగులు, వంకల్లో ఇసుకను ఎలా తీసుకెళ్లిన అభ్యంతరం లేదని చెప్తున్నారు. అయినా గాని అన్ని జిల్లాల్లో ఇసుకను మాత్రం యధేచ్ఛగా తెలుగు తమ్ముళ్లు సిండికేట్లుగా మారి దోచేసుకుంటున్నారు. ఇలా రోజుకో నిర్ణయం, రోజుకో ఆదేశంతో ఉచిత ఇసుక విషయంలో సర్కారు వేస్తున్న పిల్లిమొగ్గలు ఎవరికి అంతు చిక్కడం లేదు. మరో వైపు తమ్ముళ్లు కూడా ఆగడం లేదు. వీరిని నియంత్రించలేక అటు ప్రజలను సముదాయించలేక సర్కారు తర్జనభర్జన పడుతుండటం గమనార్హం.

## రీ సర్వే సమస్యల పరిష్కారానికై గ్రామ సభలు

**- తహాశీల్దార్ ప్రభాకరరావు**

**చిన్నగంజాం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మండలంలోని రీ సర్వే ప్రాజెక్టులో సర్వే పూర్తయిన గ్రామాలైన కడవకుదురు, గోనసపూడి, చింతగుంపల్లి రెవెన్యూ గ్రామాల్లో భూ విస్తరణలో తేడాలు, భూ స్వభావం నమోదులో తేడా, పేర్లలో తప్పులు, ఆన్‌లైన్ అప్‌డేట్ కాకపోవడం, హద్దుల నిర్ణయంలో తేడాలు వంటి భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహాశీల్దార్ జే.ప్రభాకరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం తహాశీల్దార్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి 23న గోనసపూడి, 25న చింతగుంపల్లి, 29న కడవకుదురు గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సదరు గ్రామాల్లో హాజరై రీ సర్వే సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారని రైతులు తమ డాక్యుమెంట్స్‌తో హాజరై భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# బాల్యమనేది ప్రతి ఒక్కరికి బంగారుమయం కావాలి: కలెక్టర్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**



బాల్యమనేది ప్రతి ఒక్కరికి బంగారుమయం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా అన్నారు. ఈ దిశగా జిల్లాలోని 18 ఏళ్లలోపు వారందరికి విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు. అందుకే జిల్లాలో బంగారు బాల్యం కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. సోమవారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రకాశం భవనంలో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని నివారించడంతో పాటు స్కూల్, డ్రాపౌట్స్ తగ్గింపు, ఎవరు బాలకార్మికులుగా ఉండకుండా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. ఆయా వయస్సుకు తగినట్టుగా బాలలు అంగన్‌వాడీలు, పాఠశాలలు, కాలేజీలలో ఉండేటట్లు చూస్తున్నామన్నారు. వారి ఆరోగ్యంపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. జిల్లా యంత్రాంగం చేపడుతున్న ఈ చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ దిశగా ఆయా సంస్థల ప్రతినిధుల నుంచి ఆమె సలహాలు, సూచనలు కోరారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థుల డ్రాపౌట్స్ లేకుండా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించేలా చూడాలని కలెక్టర్‌కు చెప్పారు. బాలల అక్రమ రవాణా, వారితో కూలీ పనులు చేయించకుండా నవారించడానికి సంబంధిత శాఖలు అంతర్గతంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఆ శాఖల సిబ్బందితో జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా జిల్లా వనరుల కేంద్రం ఏర్పాటు చేస్తే సమన్వయం మరింత పెరుగుతుందని అన్నారు. బాల కార్మికులకు చట్ట ప్రకారం లభించే ఆర్థిక ప్రయోజనాలను వారికి వర్తింపచేయడంలో పోలీసుల దర్యాప్తు, ఎఫ్ఐఆర్ నమోదు కీలకం కాబట్టి ఈ దిశగా దృష్టి సారించాలని వారు చెప్పారు. జిల్లా స్థాయిలో మాదిరిగానే డివిజన్, మండల, గ్రామ స్థాయిలోనూ వివిధ శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు బాలల హక్కుల, సమస్యలపై ఆయా స్థాయిలలో సమావేశాలు నిర్వహించడానికి నిర్ధిష్ట తేదీలను కూఆ ఖరారు చేస్తే బాగుంటుందని వారు సూచించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బాలల సమ్మిళిత అభివృద్దే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు. స్వచ్ఛంద సంస్థల సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుని చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామాలు సాక్షాత్కరించేలా చర్యలు చేపడుతున్న అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆయాసంస్థలను కోరారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ మాధురి, డీఈఓ (ఇన్‌ఛార్జి) సుబ్బారావు, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ గాయత్రీదేవి, డీఎంహెచ్ఓ సురేష్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ వసుంధర, మెప్మా పీడీ రవిశంకర్, జిల్లా సాంఘిక సంక్షేమ అదికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, బీసీ సంక్షేమ అధికారి అంజల, జిల్లా ప్రొబేషనరీ ఆఫీసర్ బాల ప్రభాకర్, మహిళా పోలీసుస్టేషన్ అధికారులు, బచ్‌పన్ బచావో ఆందోళన్, ఎంవీ ఫౌండేషన్ ఇంర్నేషనల్ జస్టిస్ మిషన్, సార్ట్స్, గ్రామాల, చిల్డ్రన్స్ బిలీవ్, రిలయన్స్ ఫౌండేషన్, ఐటీసీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నివాస ప్రాంతాల్లో మద్యం షాపులు పెట్టొద్దంటూ నిరసన

**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**




నివాస ప్రాంతాల్లో మద్యం షాపులను పెట్టవద్దంటూ ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట మహిళలు నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి మాట్లాడుతూ సంతనూతలపాడులోని స్టేట్ బ్యాంకు బజారు, పెద్ద బజారులలో మద్యం షాపులను పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే నిలుపుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆయా ప్రాంతాల్లో సుమారు 100 కటుంబాలు వారు నివసిఉన్నత్నారని, వారంతా కూలి పనులు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారన్నారు. ఈ ప్రాంతాల్లోనే అంగన్‌వాడీ కేంద్రం, ఆంజనేయస్వామి విగ్రహం, స్టేట్ బ్యాంకు ఉన్నాయని, హైస్కూల్‌కు వెళ్లే దారి కావడం వల్ల నిత్యం బాల బాలికలు ఆ దారినే పాఠశాలకు వెళ్తుంటారని నిత్యం రద్దీగా ఉంటుందని ఆమె తెలిపారు. అందువల్ల ఆయా ప్రాంతాల్లో మద్యం షాపులు పెట్టడానికి అనుమతి ఇవ్వవద్దని కోరారు. అనంతరం తహశీల్దార్ వి.ఆదిలక్ష్మిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ



కార్యక్రమంలో జేవీవీ జిల్లా నాయకులు కోదాటి కోటేశ్వరరావు, మహిళలు సుశీల రమణమ్మ, కుమారి, కోటిరత్నం, హైమావతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సీఐటీయు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు పి.శ్రీమన్నారాయణ, టి.ప్రభుదాసు, విశ్వం, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప ట్రస్టు ఆద్వర్యంలో పేదలకు అన్నదాన వేడుకలు

**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో ట్రస్టు కార్యాలయం ఆవరణలో 18వ వారం సోమవారం నాడు సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు రిటైర్డ్ ఎంపీడీఓ పాశం బ్రహ్మయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు జాలమ్మ, శ్రీనివాసరావు, రాజరాజేశ్వరి, జ్యోతిలు పేద వర్గాలకు అన్నదాన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు పర్యవేక్షించారు. 250 మందికి పైగా పేద వర్గాలకు అన్నదాన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, ట్రస్టు గౌరవ అధ్యక్షులు షేక్ హసీనాబేగం, వేమా కవితలు, సెక్రటరీలు చివుకుల రాంగోపాల్, జాయింట్ సెక్రటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్టు సభ్యులు కొప్పోలు శ్రీనివాసరావు, శీలం మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎన్నా సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ పాతూరి సంపత్ పర్యవేక్షణలో పేద వర్గాలకు అన్నదానం, దుప్పట్లు, దుస్తులు, చీరలు, మెగా వైద్య శిబిరం తదితర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

### గృహ, ఆలయాల సమీపంలో మద్యం షాపులు

## నివారించాలని గ్రీవెన్స్‌లో వినతి

**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని పెద్ద బజార్ పిచ్చయ్య హోటల్ సమీపంలో షాపు నెంబరు 47కు సంబంధించి శిఘాకొల్లి రామకృష్ణారావు తన రేకుల షెడ్డును మద్యం దుకాణానికి లీజుకు కేటాయించారని గృహ నివాసాలు, ఆలయాల సమీపంలో గల ఈ మద్యం నూతన దుకాణాన్ని నివారించి ప్రజల ఇక్కట్లను పరిష్కరించాలని సంతనూతలపాడుకు చెందిన పలువురు మహిళలు, స్థానిక ప్రజలు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా అదికారులకు గ్రీవెన్స్‌లో అర్జీని అందజేసి వివరించారు. తదుపరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కాజా మొహిద్దిన్‌కు వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఒంగోలు రూరల్ సీఐ కార్యాలయంలో వారు దీనిపై వినతిపత్రాన్ని పోలీసు శాఖ వారికి అందజేశారు. అనంతరం సంతనూతలపాడులో సబ్ ఇన్‌స్పెక్టర్ వేజండ్ల అజయ్‌బాబుకు మహిళలు, ప్రజలు ఈ ప్రాంతంలో మద్యం షాపును నివారించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎపెద్ద బజార్ నందు పెట్టబోయే మద్యం షాపు ప్రాంతంలో సీతారాముల వారి ఆలయం, సాయిబాబా సత్సంగ కేంద్రం, నాగార్పమ్మ ఆలయం, గ్రంధాలయం విద్యార్థినీ, విద్యార్థులు ట్యూషన్ సెంటర్లు కలవని మహిళలు, ప్రజలు అధికారులకు వివరించారు. గృహ నివాసాలు, ఆలయాలు సమీపంలో మద్యం షాపు పర్మిషన్‌ను ఇవ్వకుండా ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు పెద్ద బజారు వాస్తవ్యులు శిఘాకొల్లి ఉమా శంకర్, పి.గిరి, సీహెచ్ రాము, ఎస్.రవి, సీహెచ్ మారుతి, సీహెచ్ రవి, ఎస్.సమీర్, ఎన్.ప్రసాద్, శ్రీనివాసరావు, మల్లిఖార్జునరావు, రంగనాథ్, మహిళలు వేమా కవిత, వై.చంద్రకళ, ఎస్.ధనలక్ష్మి, సీహెచ్ శ్రీలత, డి.ప్రవీణ, ఎస్.పద్మశ్రీ, ఎస్.జయశ్రీ, ఎన్.కిరణ్మయి తదితరులు అధికారులకు వినతిపత్రాలను అందజేసినవారిలో ఉన్నారు.



## శభాష్ పోలీస్.. అభినందిస్తున్న ప్రజలు

**మార్కాపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన రోడ్లు గుంతల మయం అయ్యాయి. పెద్ద పెద్ద గోతులుగా రహదారులు ఏర్పడటంతో బాల సారులు వాహన చోదకులు ఆ దారిన ప్రయాణించాలంటే ఆందోళనకు గురి అవుతున్నారు. గతుకులకు అతుకులు అయినా వేయండి సార్ అంటూ పత్రికల్లో వార్త కథనాలు వచ్చిన బాధ్యతల గల ఆర్‌అండ్‌బి, మున్సిపాలిటీ శాఖల వారు గోతులు పూర్తయి విషయంలో ఏమాత్రం స్పందించలేదు. ప్రజా క్షేమాన్ని కోరిన పోలీసు శాఖ సోమవారం సీఐ పి.సుబ్బారావు ఆధ్వర్యంలో విహారి హోటల్, మలుపు వద్ద, కంభం బస్టాండ్ సెంటర్లో ఏర్పడ్డ గోతులను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. రోజుల తరబడి పెద్దపెద్ద గుంతలుగా ఉన్న రహదారికి తాత్కాలికంగా అయినా పూడ్చి కార్యక్రమం చేపట్టిన మార్కాపురం పోలీసు శాఖ వారికి ప్రజలు అభినందిస్తున్నారు.

## మేతకు వెళ్లిన వృద్ధురాలి హత్య కేసులో దర్యాప్తు ముమ్మరం

### - ఆధారాలు సేకరిస్తున్న డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సభ్యులు

**సీఎస్‌పురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



పశువుల మేత కోసం పొలంలో గడ్డిని కోసితెచ్చేందుకు పొలానికి వెళ్లిన వృద్ధురాలు అదే పొలంలో మృతి చెంది పడి ఉన్న ఘటన ఆదివారం రాత్రి మండలంలోని డీజీపేట గ్రామ సమీప పొలాల్లో వెలుగుచూడగా ఆదివారం రాత్రి కేసు నమోదు చేసి పోలీసులు సోమవారం దర్యాప్తు ముమ్మరం చేశారు. సీఐ ఎం.భీమానాయక్ తెలిపిన వివరాల ప్రకారం..డీజీపేట గ్రామానికి చెందిన దేగా రత్తమ్మ(60) గేదెలు మేపుకుంటూ జీవనం సాగిస్తోంది. ఆదివారం పశువులకు మేతకోసుకుని వచ్చేందుకు సమీపంలోని పొలాలకు వెళ్లి చీకటిపడ్డా ఇంటికి రాకపోవడంతో బంధువులు ఆమెను వెతుక్కుంటూ పొలానికి వెళ్లగా అక్కడ దేగా రత్తమ్మ తలకు, ముఖంపై గాయాలై మృతి చెంది ఉంది. దీనిపై ఆమె బంధువు మోడీ వెంకటరమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా సోమవారం ఘటనా స్థలాన్ని ఒంగోలు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సభ్యులతో కలిసి సీఐ భీమా నాయక్, ఎస్సై ఆర్.సుమన్‌లు సందర్శించి ఆధారాలు, వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కనిగిరి వైద్యశాలకు తరలించారు. మృతురాలి తలకు, ముఖంపై గాయాలు ఉండగా ఆమె మెడలో ఉన్న సుమారు రూ.1.20 లక్షల విలువ చేసే 3 సవర్ల చైను, చెవుల కమ్మలు దుండగలు తీసుకుపోయారు. కాగా కమ్మలు లాగి తీసుకుపోవడంతో చెవులకు గాయమైంది. బంగారు నగల కోసమే దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని, అన్ని గమణిస్తున్న తెలిసిన వారి పనే అయి ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. రత్తమ్మ మృతితో మహిళలు, రైతులు ఒంటరిగా పొలం వెళ్లేందుకు భయపడుతున్నారు. విలువైన వస్తువులు లేకుండా పొలం పనులకు పోవడం మంచిదని పోలీసులు చెబుతున్నారు. మృతురాలికి ఇరువురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

## పోలీసు అమరవీరుల వేడుకల్లో భాగంగా మద్దిపాడులో ర్యాలీ

**మద్దిపాడు(సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల సంస్కరణ దిన వేడుకల్లో భాగంగా సోమవారం నాడు మద్దిపాడు కేంద్రంలో సబ్ ఇన్‌స్పెక్టర్ బి.శివరామయ్య ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పోలీసూల అమరవీరుల జీవిత చరిత్రపై ఎస్సై శివరామయ్య విద్యార్థులకు వివరించారు.

## విఓఏల సమస్యలు పరిష్కరించాలి

**గిద్దలూరు రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:**



గ్రామాల్లో విఓఏల సమస్యలు పరిష్కరించాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో డిఆర్‌డిఏ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషిచేయాలని అన్నారు. సమావేశంలో ఏరియా కోఆర్డినేటర్ కె లక్ష్మిరెడ్డి, మండల అధికారులు ఎన్ రామ యోగయ్య, ఆర్ ఆనంద కుమారి, ఎల్ మాధవి, కె నరేష్, పి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల ఆకస్మిక దాడులు

**వేటపాలెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



విద్యుత్ అధికారులు సోమవారం వేటపాలెంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. చీరాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.జాన్ థామస్ ఆధ్వర్యంలో 36 బృందాలు దాడులు నిర్వహించారు. దీనిలో భాగంగా 3119 సర్వీసెస్ ఇన్‌స్పెక్షన్ చేసి, అధిక లోడు వారే 76 సర్వీసులకు రూ.3,76,200 జరిమాన విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం డీఈఈ జే.శ్రీనివాసులు, చీరాల డీఈఈ బి.హరిప్రసాద్‌రావు, పర్చూరు డీఈఈ ఎన్.రమేష్, డీపీఈ డీఈఈ మల్లిఖార్జునరావు, చీరాల, వేటపాలెం మండలంలోని ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నేత పెద్దిశెట్టి వరలక్ష్మీ జన్మదిన వేడుకలు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**







తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం నాయకులు సమక్షంలో చంద్రావరలక్ష్మీలు కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు వరలక్ష్మీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, నగర కార్యదర్శి బొల్లినేని వాసుకృష్ణ, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి బండారు మదన్, 29వ డివిజన్ ఇంచార్జి దాయనేని ధర్మారావు, పోతంశెట్టి దుర్గాప్రసాద్, గుంజి విజయలక్ష్మీ, డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్రా, నాయకులు ఆర్ల వెంకటరత్నం, తేళ్ల అరుణ, నాళం నరసమ్మ, కామరాజు గడ్డ కుసుమకుమారి, పాదర్తి సుజాత, వైష్టవి, దాక్షాయిణి వీరితోపాటు జనసేన నాయకులు బొందిల శ్రీదేవి, పళ్ళా ప్రమీల, నక్కా ప్రమీల, సుంకర కళ్యాణి, కోసూరి శిరీష, గోవిందుల కోమలి, ఉష, వీరితోపాటు బిజెపి నాయకులు రాయపాటి అజయ్‌బాబు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ఈనెల22న 33/11 కేవీ సబ్ స్టేషన్ పి.నాయుడుపాలెం నందు న్యూ బీఏవై విద్యుత్ పనులు జరుగును. కావున ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు కరెంటు నిలిపివేయబడుతుందని సహాయక ఇంజనీర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. చీమకుర్తి మండల పరిధిలోని పి.నాయుడుపాలెం, పీఎం పాలెం బండ్లమూడి మంచికలపాడు, చీమలమర్రివై.గుడిపాడు, టి.గుడిపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. చీమకుర్తి మరియు ఆర్‌ఎల్ పురం పరిధిలో ఉన్న పరిశ్రమలకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలియజేశారు.

## పోలీసు అమరవీరుల దినోత్సవంలో భాగంగా ర్యాలీ, మానవహారం

**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల సంస్మరణ దినం వేడుకల్లో భాగంగా సంతనూతలపాడులో సోమవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. సంతనూతలపాడు ఎస్సై అజయ్‌బాబు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో స్థానిక హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ సిబ్బందితో మానవహారం నిర్వహించారు. విద్యార్థులకు పోలీసు అమరవీరుల త్యాగాలు పై ఎస్సై వివరించారు.



## వెంకటేశ్వర్లకు పలువురు ఎస్సీ సెల్ నాయకులు ఘన నివాళులు

**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు గ్రామంలో టీడీపీ నాయకులు సీహెచ్ చేజర్లయ్య తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు. గుమ్మలంపాడు గ్రామంలో సోమవారం నాడు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని మండల ఎస్సీ సెల్ నాయకులు కే.గోపి, ఇస్తర్ల శ్రీనివాసరావు, ఎస్‌కొండలరావు, కోతి కోటేశ్వరరావు, ఏ.అశోక్‌పాలపర్తి శ్రీనివాసరావు, వై.యలమంద, సంకే సుబ్బారావు, మార్పుడి అంజయ్య, టి.శేషరావు, వై.నాగరాజు, కే.రామారావు, ఎం.యోగయ్య, కే.నాగరాజు, ఎం.రమేష్, డి.వెంకటేశ్వర్లు తదితరులు సందర్శించి నివాలళులర్పించారు.



## ప్రశాంత స్కూల్‌లో లాంగ్వేజ్, మ్యాథ్స్ ల్యాబ్ ప్రారంభించిన ఎస్పై మురళి

**దర్శి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



పట్టణంలోని పుట్టబజార్‌లోని శ్రీ ప్రశాంత స్కూల్ ఆవరణలోని స్టెప్ ఆడిటోరియం నందు పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లాంగ్వేజ్, మ్యాథ్స్ ల్యాబ్‌ను స్థానిక ఎస్పై మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించిన సమావేశంలో ఎస్పై మురళి మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే భాగా చదివి, మంచి క్రమశిక్షణతో మెలిగినట్లయితే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలియజేశారు. అదే విధంగా పోలీసు శాఖలో విశిష్ట సేవలందిస్తూ అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించి వారిలాగే మనందరం సమాజానికి సేవలందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత స్కూల్ క్యాంపస్ ఇన్‌ఛార్జీ ఎస్.మాల్యాద్రిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళల పక్షపాత ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

### - టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ
### - మహాశక్తి పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్‌లు ఇవ్వబోతున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వంకు ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లో మహిళల పక్షపాత ప్రభుత్వం ఉంది అని అంటే అది కేవలం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని దర్శి టీడీపీ ఇన్‌చార్జీ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. సోమవారం ఒక ప్రకటనలో లక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మహిళలకు పెద్ద పీట వస్తూ వస్తుందని, అన్న నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, చట్ట సభలో చోటు కల్పించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రికి నారా చంద్రబాబునాయుడు మహిళల సాధికారిత కోసం డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి, వారు ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు బాటలు వేశారని, దీపం పథకం కింద లక్షలాది మంది మహిళలకు గ్యాస్ సిలిండర్ కనెక్షన్లు ఇచ్చారన్నారు. తిరిగి 2024ఎన్నికల హామీలో భాగంగా సూపర్‌సిక్స్ హామీలో భాగమైన మహాశక్తి పథకం కింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వబోతున్నామన్నారు.

## బాపట్ల వైసీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జునకి అభినందనలు

### - వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

**దర్శి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సోమవారం బాధ్యతలు చేపట్టిన మాజీ మంత్రి మేరుగ నాగార్జునకి అభినందనలు తెలిపిన ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని పార్టీకి ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వర్షాలకు నిండా మునిగిన మిరప తోటలు

### - నష్టపోయిన మిరప రైతులను ఆదుకోవాలి

**దర్శి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



దర్శిమండలంలోని మారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు మిరప పంటలను వేయగా ఇటీవల కురుస్తున్న వర్షాలకి మిరప పంటలో నిండుగా నీళ్లతో మునిగిపోయాయి. ఈ అకాల వర్షాలకి మిరప రైతులు పంటలు మునిగిపోయి లబోదిబో మంటున్నారు. పంట పూర్తిగా నష్టం వాటిల్లిందని, మిరప పంటకి పెట్టిన పెట్టుబడి కూడా రాలేదని రైతులు వాపోతున్నారు. మిరప మొక్కలు చుట్టు నిండుగా నీరు చేరి పూర్తిగా నష్టం జరిగింది. కాబట్టి మిరప రైతులని ఆదుకోవాలని, అదే విధంగా దర్శి మండలంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంటలు నష్టపోయ్యాయి. నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గిద్దలూరులో పోలీస్ సంస్మరణ దినోత్సవ కార్యక్రమం

**గిద్దలూరు రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:**



పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్, రూరల్ సిఐ రామకోటయ్యల ఆధ్వర్యంలో అర్బన్ మరియు రూరల్ పోలీస్ సిబ్బందితో కలిసి సోమవారం పట్టణంలోని కుమ్మరాంకట్ట సమీపం నుండి వైఎస్సార్ విగ్రహ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులైన పోలీస్ వీరులను త్యాగాల గురించి స్మరించుకున్నారు. కార్యక్రమంలో కొమరోలు ఎస్పై నాయక్, రాచర్ల ఎస్పై కోటేశ్వరరరావు, మూడు మండలాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంభంలో వీధికుక్కల స్వైరవిహారం

### - గాయాలపాలవుతున్న పట్టణ ప్రజలు - చోద్యం చూస్తున్న అధికారులు

**కంభం, అక్టోబరు 21 ప్రభాతవార్త :**



కంభం పట్టణంలో రోజురోజుకు వీధికుక్కలు ఎక్కువై స్వైరవిహారం చేస్తున్నాయి. ఇతర గ్రామాలకు వెళ్ళిన కంభం ప్రజలు తమ నివాస గృహాలకు రావాలంటే వీధికుక్కల ధాటికి భయభ్రాంతులకు గురవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు తెలుపుతున్నారు. చెప్పుల శబ్దం వింటే చాలు పాదాచారులపై వీధికుక్కలు విరుచుకు పడుతున్నాయన్నారు. బయట ఆడుకునే



చిన్నపిల్లలపై కుక్కలు విచ్చలవిడిగా దాడిచేసి గాయపరుస్తున్నాయని తెలుపుతున్నారు. కుక్కల బెడద నుండి పట్టణ ప్రజలను కాపాడాలని పంచాయితీ అధికారులకు 7వ వార్డు సభులు అత్తర్ హుస్సేన్ సమస్యను తెలియజేసినా ప్రయోజనం లేకుండా పోతుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధికుక్కల బారినుండి పట్టణ ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏకగ్రీవంగా ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు

**మార్కాపురం, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మార్కాపురం యూనిట్‌కు సంబంధించిన అసోసియేషన్ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి మార్కాపురం యూనిట్ నుండి 70 మంది సభ్యులు హాజరు అయ్యారు. ఈ ఎన్నికల్లో యూనియన్ నూతన నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా షేక్ కరిముల్లా(ఎఫ్ఎస్ఓ) సహాధ్యక్షుడిగా శశి భూషణ్ యాదవ్(ఎఫ్‌బీఓ) జనరల్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.సుధాకర్, జాయింట్ సెక్రటరీ, టి.బాలకుమారి, ట్రెజరర్ గా షేక్ అబ్దుల్ జబ్బర్లు ఎన్నికయ్యారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు రూరల్, అక్టోబరు 21, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నవంబర్ 26వ తేదీన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదభీమా రూ.5లక్షలు, సహజ మరణానికి రూ.10వేలు వర్తిస్తుందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు గురించి ప్రతిఒక్కరికి అవగాహన కల్పించి గతంలో జరిగిన నమోదు కంటే అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేయించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్‌లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్‌లో భోజనం చేయాలంటే ఫోటో దిగాల్సిందే

**గిద్దలూరు రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:**



గిద్దలూరు పట్టణంలోని తహశిల్దార్ కార్యాలయం దగ్గరలోగల అన్న క్యాంటీన్‌లో 5రూపాయల భోజనానికి టోకెన్ తీసుకునే సమయంలో ఫోటో దిగేవిధంగా కెమెరాను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోగల అన్నా క్యాంటీన్‌లలో ఈ విధంగా ఉందని క్యాంటీన్‌లో కొత్తగా టిఫిన్, భోజనం చేయాలన్నా తప్పనిసరిగా టోకెన్ తీసుకునేటప్పుడు ఫోటో దిగాలని అన్న క్యాంటీన్ వారు చెబుతున్నారు. దీని వలన పేదలకు 5రూపాయల భోజనం అందుతుందని పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సయ్యద్‌వారి వివాహా వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా

**కంభం రూరల్, అక్టోబరు 21, ప్రభాతవార్త**



మండలంలోని హజరత్ గూడెంలో సోమవారం జరిగిన వైఎస్సార్సీపి సోషల్ మీడియా సభ్యుడు సయ్యద్ మజీద్ సోదరి వివాహ వేడుకలో మాజీ శాసన సభ్యులు, మార్కాపురం వైసిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట పలువురు వైఎస్సార్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వికలాంగురాలికి నిత్యావసర సరుకులు పంపిణీ

**కంభం, అక్టోబరు 21 ప్రభాతవార్త:**



వికలాంగ పింఛన్‌రాక, కుటుంబ పోషణ జరుగక గత కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద మహిళ కుటుంబానికి నూర్ బాషా సంఘం నాయకులు స్పందించి సోమవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూర్‌బాషా సంఘం అధ్యక్షులు డి ఖాదర్‌వలి (చమన్) మాట్లాడుతూ మహిళ కుటుంబానికి 2నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించడం జరిగిందని తెలిపారు. వికలాంగురాలి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పింఛన్ మంజూరు జరిగేలా కృషిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ జిలాని, మాజీ ఎంపిటిసి ఖాదర్ హుస్సేన్, మజీద్ పెద్దలు హబీబుల్లా, యూత్ నాయకులు అలీషా, న్యామతుల్లా, ఫయాజ్ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం లారీ తనిఖీ

**గిద్దలూరు రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:**



నంద్యాల నుండి కంభంకు రేషన్ బియ్యం లోడ్‌తో వెళ్తున్న లారీని పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో రెవెన్యూ సిబ్బంది సోమవారం తనిఖీ చేశారు. రేషన్ బియ్యంను తరలిస్తున్నట్లు తమకు సమాచార మందడంతో వాహనాన్ని తనిఖీ చేశామని పత్రాలు సరైనవి ఉన్నట్లు గుర్తించి వదిలినట్లు విఆర్వో వారు తెలిపారు. తనిఖీలో విఆర్వో వైపి రంగయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా 125 హెక్టార్ల మేర సజ్జ పంట నష్టం జరిగినట్లు అంచనా

**బేస్తవారిపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**




మండలంలోని గలిజేరుగుళ్ళ రైతు సేవా కేంద్రం పరిధిలో మండల వ్యవసాయాధికారి గలిజేరుగుల్ల గ్రామంలో కొత్త దశ లో ఉన్నట్టు వంటి సజ్జ పంటను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం తుఫాన్ కారణంగా 125 హెక్టార్ల మేర సజ్జ పంట నష్టం జరిగినట్లు అంచనా వేసి ప్రాధమిక నివేదికపై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని తెలియపరిచారు. నీరు నిల్వ ఉండకుండా పొలాల నుండి నీటిని బయటకి వెళ్లేలా చూసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ, గ్రామ రెవెన్యూ అధికారి షేక్ కాశీంసా, రైతు సేవా కేంద్రం సిబ్బంది పఠాన్, మహబూబ్, సుభాని, రైతులు పాల్గొన్నారు.

## 108 సిబంది సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం

**బల్లికురవ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



బాపట్ల జిల్లాలోని 108 సిబ్బంది యొక్క సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంల నందు కలెక్టర్ మురళిని కలిసి వినతిపత్రం అందజేశారు. వేతన బకాయిలు, సిబ్బంది కొరత, వాహన మరమ్మతులు వంటి 12 రకాల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు జిల్లా వైద్యాధికారి ఎన్టీఆర్ సేవ జిల్లా కోఆర్డినేటర్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే 108 జిల్లా మేనేజర్‌కి కూడా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 108 బాపట్ల జిల్లా కార్యదర్శి హరిబాబు, డివిజన్ కోశాధికారి రామకృష్ణ, వాహన సిబ్బంది ఉన్నారు.

## వరి పంటను పరిశీలించిన ఏవో మహ్మద్

**అర్ధవీడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



అర్ధవీడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త అర్ధవీడు మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో వరి పంటలను పరిశీలించి రైతులకు వ్యవసాయ అదికారి షేక్ మహమ్మద్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏవో మహ్మద్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని రైతులకు తెలిపారు.

## రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో యూరియా - ఏవో అబ్దుల్ రఫీక్

**రాచర్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మండలంలోని అనుములవీడు ఆరవీటికోట, రాచర్ల 1, రాచర్ల 2, ఆకవీడు తదితర గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని కావాల్సిన రైతులు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రఫీక్ సోమవారం తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు ఆధార్ కార్డు పాసు పుస్తకం జిరాక్స్‌లతో రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలన్నారు. 45 కేజీల యూరియా బస్తా రూ.266.50పై చెల్లించి రైతులు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థిక సాయం

**రాచర్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**




రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దేవరాజుగట్టు వెంకటేశ్వర్లు కుటుంబానికి సంగపేట ప్రాథమిక పాఠశాల సిబ్బంది స్థానిక పెద్ద సహకారంతో దాదాపు 11 వేల రూపాయలను సోమవారం ఆ కుటుంబ సభ్యులకు మండల విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో అందజేశారు. మండలంలోని సంగపేట గ్రామానికి చెందిన దేవరాజు వెంకటేశ్వర్లు ఈనెల 10వ తేదీన గిద్దలూరు సగిలేరు వాగు సమీపంలో ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. వెంకటేశ్వర్లు మృతితో కుటుంబం ఆర్థికంగా అన్ని రంగాల్లో ఇబ్బందుల్లో ఉంది. పైగా ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు, చిన్న వయసులో ఉన్నారు. ఇద్దరు కుమార్తెలు రాచర్ల ఆదర్శ పాఠశాలలో చదువుకొనుచుండగా కుమారుడు మల్లిఖార్జున్ సంగపేట గ్రామంలోని ప్రాథమిక పాఠవాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. వీరి ఆర్థిక పరిస్థితి కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఆదినారాయణ, ఉపాధ్యాయులు పల్లె బాల వెంకటరెడ్డి ఇరువురు కలిసి గ్రామస్తుల సహకారంతో రూ.11000 సమకూర్చారు. ఈ నగదును ఎంఈఓలు వి.గిరిధర్ శర్మ, ఏ.శివకోటేశ్వరరావుల చేతుల మీదుగా వెంకటేశ్వర్లు కుమారుడు మల్లిఖార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని, మండల విద్యాశాఖ తరుపున దాతలను అభినందిస్తున్నామని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను మంచి మనసుతో ప్రతి ఒక్కరూ నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాచర్ల జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బిఎల్ రామానాయక్, యుటీఎఫ్ నాయకుడు పి.రమణారెడ్డి, సామాజిక సేవా కార్యకర్త కే.అనోజిరావు, గ్రామ పెద్ద షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాచర్ల జడ్పీహెచ్ పాఠశాల ఆవరణలో జరిగింది.

## మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు ఎప్పుడు

### - కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జావిద్ అన్వర్

**మార్కాపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ సయ్యద్ జావిద్ అన్వర్ వినూత్న ధోరణిలో నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు షర్మిలమ్మ ఆదేశాల మేరకు మార్కాపురం నుండి దోర్నాల వెళ్లే ప్రయాణికులతో కలిసి సోమవారం బస్సులో ప్రయాణించే మహిళలకు టిక్కెట్టును అందించి ఉచిత బస్సు హామీ ఏమైంది బాబు..? అమలు ఎప్పుడు... అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 120 రోజులు దాటిన ఇప్పటి వరకు ఏ హామీ నెరవేర్చకపోవడం చూస్తే అంతా ఎన్నికల కోసమే నాటక ధోరణితో మోస పూరిత హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమయ్యారని ఎద్దేవ చేశారు. ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామని ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణం చేయవచ్చని ప్రగల్బాలు పలికిన కూటమి సర్కార్ ఇప్పటి వరకు అమలు పరచకపోవడం రాష్ట్ర ప్రజలకు మోసం చేయడమేనని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చిత్తశుద్దిని నిరూపించుకోవాలని కోరారు. సూపర్ సిక్స్ అమలు కోరుతూ పోస్టుకార్డు ఉద్యమం కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జీ సయ్యద్ జావీద్, అన్వర్, గాలి వెంకటరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, షేక్ ఇస్మాయిల్, వెంకట రెడ్డి, షమి అహ్మద్, రిజ్వాన్, హమీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### - ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**హనుమంతునిపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికే నిర్వహించడం జరిగిందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు అధ్యక్షతన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రజల నుంచి మొత్తం 90 వినతులు స్వీకరించారు. ఈ ప్రజా దర్బార్‌లో కొన్ని గ్రామాల నుంచి హౌసింగ్, పెన్షన్లు, రేషన్ కార్డు, పొలాలకు వెళ్లేందుకు దారి, వివిధ సమస్యల గురించి వినతులు అందజేశారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యల గురించి వినతులు



ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ల పాలనలో వైఫల్యాల కారణంగానే ప్రజలనుంచి పెద్ద ఎత్తున వినతులు వస్తున్నాయని వీలైనంత వరకు తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. మండల స్థాయి ఉద్యోగులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండి పద్దతి మార్చుకుని కరెక్ట్‌గా పని చేయాలన్నారు. అలా కాదని కరెక్ట్‌గా పని చేయకపోతే ఎంతటి వారినైనా వదిలిపెట్టనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కేశవ కిషోర్ కుమార్, ఎస్పై మాధవరావు, డీఎల్ఓ నరసింహారెడ్డి, డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వరరావు, ఫారెస్టర్ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, రాష్ట్ర స్థాయి, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## బైరవకోనలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వీసీ ప్రత్యేక పూజలు

**సీఎస్‌పురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతం బైరవకోనను సోమవారం ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డీవీఆర్ మూర్తి స్థానిక బెల్లంకొండ విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, ఎస్‌వీజేసీ డైరక్టర్ వి.కృష్ణమ రాజులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు రామ్మూర్తి, సుధాకర్ శర్మలు, వీసీ డీవీఆర్ మూర్తిచే మొదట త్రిముఖ దుర్గాదేవి, కాలబైరవ, భర్గులేశ్వర, నగరేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. అనంతరం జలపాతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా



అర్చకులు వీసీ మూర్తికి వేద ఆశీర్వచనం చేసి ఆలయ శేషవస్త్రంతో సన్మానించి త్రిముఖదుర్గాదేవి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంకరత్నం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేష్, బెల్లంకొండ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.నారాయణ ఉన్నారు.

## మాలల చైతన్య సభ

**పొన్నలూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మాలల చైతన్య సదస్సులలో భాగంగా ఆదివారం పొన్నలూరు మండలం చౌటపాలెం గ్రామం నందు మాలల చైతన్య సభ నిర్వహించారు. సభాధ్యక్షులుగా ఎన్.కేశవులు వ్యవహరించగా మాల ఉద్యోగుల సంఘ అధ్యక్షులు చిడితోటి శ్రీరాములు, మాల ఉద్యోగుల సంఘ సెక్రటరీ మద్దులూరి రమణయ్య, మాల ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు బీరకాయల మాధవ, వీవీపాలెం మాల ఉద్యోగుల సంఘ కన్వీనర్ లింగాబత్తిన బాలాజీ, కోఆర్డినేటర్ చనమాల కోటేశ్వరరావులు మాలల భవిష్యత్ ప్రణాళికకై దిశా- నిర్దేశం చేస్తూ నవంబర్ 17న కందుకూరులో జరుగు మాలల మహాగర్జన సభను చౌటపాలెం మాలలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పెద్దలు, యవకులు, మహిళలు పాల్గొని చైతన్య సభను జయప్రదం చేశారు.

## అనారోగ్యంతో గ్రామ రెవెన్యూ సహాయకుడు మృతి

**పొన్నలూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మండలంలోని ముప్పాళ్ళ గ్రామ రెవెన్యూ సహాకుడు మాలకొండయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. తహశీల్దార్ వి.పుల్లారావు మృతదేహానికి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా అందాల్సి న సహాయాన్ని వీలైనంత త్వరగా అందేటట్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని కుటుంబ సభ్యులకు తెలిపారు. తహశీల్దార్ పుల్లారావుతో పాటు నివాళులర్పించిన వారిలో డిప్యూటీ తహశీల్దార్ ఎం.స్రవంతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరసయ్య, వీఆర్వో రవి, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు కలవకూరి బ్రహ్మానాయుడు, హిమామ్ కాశీం, మాధవరావు, మాలకొండయ్య పాల్గొన్నారు.

## మనగ ఆకులో విలువైన పోషక విలువలు

**కురిచేడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మనకు ఇంటి పరిసరాల్లో ఉచితంగా లభించే మునగ ఆకుతో అత్యంత విలువైన పోషక విలువలను పొందవచ్చని ఐసీడీఎస్ అంగన్‌వాడీ కార్యకర్త పాతిమా వివరించారు. స్థానిక ముస్లిం బజార్‌లో గల అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం నాడు బాలింతలు, గర్భిణీలకు పోషక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మునగ ఆకు కూర చేసుకుని తినడం ప్రతి ఒక్కరికి చాలా మంచిదని, కూర చేసే విధానాన్ని సైతం వివరించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ప్రైవేటు, ఆర్టీసీ డ్రైవర్ల మధ్య ఘర్షణ

**కురిచేడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ఆర్టీసీ బస్సు డ్రైవర్, ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ల మధ్య ఘర్షణ తలెత్తి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన ఆదివారం రాత్రి కురిచేడు వద్ద చోటు చేసుకుంది. తెలిసిన వివరాల మేరకు.. దర్శి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రైవేటు బస్సును ఓవర్‌టేక్ చేయడానికి దర్శి వద్ద నుంచి కురిచేడు దాక ప్రయత్నించినప్పటికి ప్రైవేటు బస్సు డ్రైవర్ ఏ మాత్రం సైడు ఇవ్వకపోవడంతో చివరకు కురిచేడు వద్ద ఆర్టీసీ డ్రైవర్ ఎలాగోలా బస్సును ఓవర్‌టేక్ చేసి సదరు ప్రైవేటు బస్సు ముందు ఆపి సైడు ఎందుకు ఇవ్వలేదని అడిగారు. దీంతో ప్రైవేటు డ్రైవర్ ఆర్టీసీ డ్రైవర్‌పై దాడికి దిగాడు. ఇరువురు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు వెంటనే వారిని అదుపు చేశారు. ఈ విషయం పోలీసులకు తెలిసి సంఘటన స్థలానికి చేరుకుని ఇరువురిని సర్దిమనిచి పంపించి వేశారు.

## ఉపాధి హామీ పథకం లక్ష్యంపై అవగాహన కలిగి ఉండాలి

**కొనకనమిట్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



ఉపాధి హామీ పథకం లక్ష్యాలపై ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్, సీనియర్ మేట్లకు ఉపాధి హామీ పథకంపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పథకం యొక్క ఉద్దేశాన్ని కూలీలకు తెలపాలన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ జీకే నిర్మలదేవి మాట్లాడుతూ పనిలేని కూలీలందరికి సీజన్లో పనులు కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. వేతనదారులకు మస్టర్ రోల్ నిర్వహణ, ఎంఎంఎస్ అటెండ్ వేసే విధానం, దినసరి వేతనం రూ.300లు కూలి పడాలంటే ఏ విధంగా పనులు చేయాలి తదితర విషయాలపై సీడీసీఎల్ఆర్‌సీ శ్యాంసోన్, రిసోర్స్ పర్సన్ అనిల్ కుమార్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో బులెన్‌రావు, ఎఫ్ఎ, సీనియర్ మేట్లు పాల్గొన్నారు.

## 29 మంది అక్రమ విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.69వేలు వసూళ్లు

**కొనకనమిట్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మండలంలో అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్న 29 మంది నుంచి రూ.69,000 పైగా అపరాధ రుసుం వసూళ్లు చేసినట్లు దర్శి ఏడీఈ హరిబాబు తెలిపారు. సోమవారం స్థానిక విద్యుత్ ఉప కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి విద్యుత్ డివిజన్ పరిధిలోని 72 మంది విద్యుత్ సిబ్బంది 3200 కనెక్షన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. అక్రమంగా వాడుతున్న వారిని గుర్తించి వారి నుంచి అపరాధ రుసుం వసూళ్ల చేశామన్నారు. అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాసరావు, డీపీఏఈ హైమావతి, ఏఈ ఎస్.వీరబ్రహ్మం, సబ్ ఇంజనీర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడాతెరిపిలేని వర్షం.. పైర్లకు అపార నష్టం

**కొనకనమిట్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



అల్పపీడన ప్రభావం కారణంగా కురిసిన ఏడా తెరిపి లేని ముసురు వర్షాలకు లోతట్టు ప్రాంతంలోని పంట పొలాలు నీట మునిగాయి. గనివాని పాడు, వాగుమడుగు, బురదపాలెం, రేగడపల్లి గ్రామాల్లో బర్లీ పొగాకుతో పాటు వర్జీనీయ పొగాకు మొక్కలు నీట మునిగి నష్టం వాటిల్లిందని ఆయా గ్రామాల రైతులు అంటున్నారు. కొత్తపల్లి, కొనకనమిట్ల, కాట్రగుంట గ్రామాల్లో కంది, పొగాకు, మిరప పొలాల్లోని వర్షపు నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా బయటకి పంపిస్తున్నారు. కొత మేర ఉరకెత్తాయని రైతులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. గనివాని పాడులో బర్లీ పొగాకు పంటలు నీట మునిగి నష్టం కలిగిందని సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కలుపు మొక్కలు పెరుగుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పంటల సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన

**సీఎస్‌పురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

రైతులు వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగి సాగులో అవి అమలు చేయాలని ఏవో కంచం రాధ, డీఆర్‌సీ ఏవో వివి శేషమ్మలు అన్నారు. మండలంలోని రేగులచిలక రైతు సేవా కేంద్రంలో సోమవారం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన(ఆర్‌కేవివై) పథకం కింద 2024-25 రైతులకు వ్యవసా, ఉద్యానవన పంటలలో చేపట్టాల్సి న మేలైన యాజమాన్యా పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏవోలు రైతులకు వరి, కంది, మినుము, శనగ, పొగాకు పంటలలో చేపట్టాల్సి న మేలైన యాజమాన్య పద్ధతులను గురించి ప్రస్తుత వర్షాలకు పంటలలో తీసుకోవాల్సి న జాగ్రత్తలను గురించి వివరించారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు

### - తొలగించిన కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలని డిమాండ్

**మార్కాపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



ఏపీ మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయు ఆధ్వర్యంలో మున్సి పల్ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. అకారణంగా రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో తొలగించిన 21 మంది మున్సి పల్ కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన ఉద్యమాన్ని ఉదృతం చేశారు. మున్సి పల్ కార్యాలయం ప్రధాన గేటు వేసి ఎవరిని లోనికి వెళ్ళనివ్వకుండా అడ్డుకొని కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ మాట్లాడుతూ కార్మికుల ఉపాధి ఊడగొట్టే చర్యలు మానుకోవాలని తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆప్కాస్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఏకపక్షంగా కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు. 25 సంవత్స రాలుగా అతి తక్కువ వేతనాలతో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనాలో ప్రజలను ఇళ్లలో ఉంచి వారికి కావాల్సి న సకల సేవలన్ని చేయడం జరిగిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం ఫ్రెండ్లీ ప్రభుత్వం, కార్మికుల కోసం పని చేసే ప్రభుత్వం అని చెప్పి అధికారంలో వచ్చిన వెంటనే కార్మికులను నిర్ధాక్షణంగా ఉన్న ఉపాధిని తొలగించడం సిగ్గుచేటని అన్నారు. ఇదేమని అడిగిన కార్మికులతో మా ప్రభుత్వం మా ఇష్టం అని బెదిరింపులు దిగటాన్ని ఆయన ఖండించారు. కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదన్నారు. మున్సి పల్ అధికారుల అధికార పార్టీకి సాగిలాపడే వైఖరిని విడనాడి కార్మికులకు న్యాయం చేయాలని వెంటనే తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య, సామాజిక కార్యదర్శి పొట్టి వెంకట సుబ్బారావు, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కే.సుబ్బరాయుడు, జి.హరి, ఇమాంసా, రమణ, శేషిరెడ్డి, షబ్బీర్, సుబ్బారెడ్డి, యూసఫ్, అల్లూరయ్య, నాగేంద్ర, చెన్నకేశవులు, సలాం ఖాన్, పి.శ్రీను, నాసరయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇది మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం

### - ఎమ్మెల్యే ముత్తుముల

**అర్ధవీడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నది మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే చేతల ప్రభుత్వమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. పల్లె పండుగ ప్రగతికి అండగా పంచాయతీ వారోత్స వాల్లో భాగంగా అర్ధవీడు మండలంలో రూ.1.25 కోట్ల రూపాయల అంతర్గత సీసీ రోడ్లకు వారు శంకుస్థాపన చేశారు. మొహిద్దిన్ పురం గ్రామంలో రూ.35 లక్షలు, అర్ధవీడు గ్రామంలో రూ.50లక్షలు, పాపినేనిపల్లె గ్రామంలో రూ.60లక్షల రూపాయలతో ప్రారంభించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేసి గ్రామాల్లో శిలాఫలకాలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ నరసయ్య, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల ఆకస్మిక దాడులు

**వేటపాలెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



విద్యుత్ అధికారులు సోమవారం వేటపాలెంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. చీరాల ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కే.జాన్ థామస్ ఆధ్వర్యంలో 36 బృందాలు దాడులు నిర్వహించారు. దీనిలో భాగంగా 3119 సర్వీసెస్ ఇన్‌స్పెక్షన్ చేసి, అధిక లోడు వారే 76 సర్వీసులకు రూ.3,76,200 జరిమాన విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం డీఈఈ జే.శ్రీనివాసులు, చీరాల డీఈఈ బి.హరిప్రసాద్‌రావు, పర్చూరు డీఈఈ ఎన్.రమేష్, డీపీఈ డీఈఈ మల్లిఖార్జునరావు, చీరాల, వేటపాలెం మండలంలోని ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినీ, విద్యార్థులకు ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికేట్లు ప్రధానం

**చీరాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పందిళ్లపల్లిలో 8,9వ తరగతులు చదువుతున్న బాల బాలికలలో ఎంపిక చేసిన కొంత మంది రెండు సంవత్స రాలు ఎన్‌సీసీ శిక్షణ తీసుకోవడం జరిగింది. అనంతరం వారికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 23(ఏ) బెటాలియన్, చీరాల కమాండింగ్ ఆఫీసర్ సునీల్ గౌతమ్'ఏ' సర్టిఫికేట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావుకు అందజేయగా వారు పరీక్షలలో ఉత్తీర్ణులు అయిన 36 మంది బాల, బాలికలకు సర్టిఫికేట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసర్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల బాలికలకు వారి ఉన్నత చదువులైన ఎంసెట్, నీట్, ఐఐటీ లాంటి ఉన్నత చదువులలో ఆర్మీ, పోలీసు లాంటి ఉద్యోగాల్లో ఈ సర్టిఫికేట్లు రిజర్వేషన్‌గా ఉపయోగపడతాయని, అంతే కాకుండా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం

**బల్లికురవ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



దేశ రక్షణలో అమరులైన పోలీసు వీరుల త్యాగనీరతిని గుర్తుకు చేసుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించే పర్వదినమైన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ అమరవీరుల త్యాగనీరతిని కొనియాడుతూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై జీవీ చౌదరి మాట్లాడుతూ మన కోసం మన దేశం కోసం మన రాష్ట్రం కోసం అమరులైన పోలీసు వీరులను గుర్తుకు చేసుకోవడం వారి త్యాగనీరతిని కొనియాడటమేనన్నారు.



పోలీసులకు ఏ రోజుకారోజు శత్రువులు మిత్రులు మారుతుంటారు. విధి నిర్వహణలో ఇలాంటివన్ని ప్రత్యేకమైన సవాలుగా మారుతాయన్నారు. ప్రజలకు హితుడిగా, బంధువుగా, మార్గదర్శిగా కూడా ఉండగల ఒకే ఒక వ్యక్తి పోలీసు అన్నారు. పోలీసు ఒక్క రోజు విధి నిర్వహణకు హాజరు కాకుంటే జనజీవనం అస్తవ్యస్తమవుతుందన్నారు. అమరులైన పోలీసుల విలువ, త్యాగం, ఊరికే పోకూడదని అనుక్షణం ప్రజాహితం కోసం పాటుపడాలన్నారు. నేటి యువత సోషల్ మీడియా మోజులో తమ బాధ్యతను మరచిపోతున్నారని, సమాజంలో ఒక పౌరుఇగా తమ గురుతర బాధ్యతను గుర్తించి యువత ముసలిన రోజున ప్రతి ఒక్కరు ఒక పోలీసు అవుతారన్నారు. భారత రాజ్యాంగం కోసం కూడా పోలీసు ఎంత అవసరమో పరిగణలోకి తీసుకోబట్టే చట్టాలను అమలు చేసే బాధ్యత పోలీసులకు అప్పచెప్పిందన్నారు. అంతటి బాధ్యతను మోస్తూ అమరులైన పోలీసు వీరులకు నివాళులర్పించడం ప్రతి ఒక్కరికి బాధ్యత అని గుర్తు చేశారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం : ఎస్సై సుదర్శన్‌యాదవ్

**అర్ధవీడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**




అర్ధవీడు మండలంలోని స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్సై సుదర్శన్ యాదవ్ అధ్యక్షతన పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై సుదర్శన్ యాదవ్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వం ఎందుకు జరుపుతారో క్లుప్తంగా వివరించారు. పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్స వం ప్రతి సంవత్స రం 21వ తేదీ జరుపుతారు. భారత్ చైనా సరిహద్దుల్లోని అక్షయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగులు ఎత్తున రక్తం గడ్డ కట్టే మంచు పర్వతాల మధ్యనే ఉన్న వేడి నీటి బుగ్గ పోలీసు అమర జవానుల త్యాగాలకు ప్రత్యేకంగా మన మధ్య నిలిచిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్కరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ప్రారంభమైందని తెలిపారు. మిలిటరీ ఎత్తుగడలను చైనా సరిహద్దులోని భారత భూభాగమైన లడక్ సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి సరిహద్దు భద్రతా దళం ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసు వంటి ప్రత్యేక భద్రాత దళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీసు ఫోర్స్ బలగాలు నిర్వర్తించేవని తెలిపారు. 1959 అక్టోబర్ 21న డీఎస్పీ కరణ్‌సింగ్ నేతృత్వంలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన 21 మంది సభ్యులు బృందం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో ధీగుగా పోరాడి ఈ పోరాటంలో 10 మంది భారత జనవాన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. భారత జవాన్ల రక్తంతో తడిచిన నెత్తిటి బుగ్గగా మారి పవిత్ర స్థలం రూపుదిద్దుకుందని తెలిపారు. ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల్లో పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలంను సందర్శించి నివాళులర్పించి వాళ్ల స్మరించుకుంటూ అశువులు బాసిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించడం ఆనవాయితీగా రావడం జరిగిందని తెలిపారు. ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసిన వారందరికి ఎంత చేసిన తక్కువే అని తెలిపారు. కళ్ళ ముందు నిత్యం ఏ కష్టంకలిగిన ముందుగా గుర్తొచ్చేది పోలీసు ఖాకీ డ్రెస్ కురుకుదనం ఉన్న వెనకాల ఉన్నది మనిషే కాబట్టి వారందరికి మర్యాద గౌరవం నిలువ ఇవ్వాల్సి న అవసరం ఉంది. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు విరోచిత సాహస చర్యలను మనందరం చూస్తూనే ఉన్నామని తెలిపారు. వీరందరూ తమ కుటుంబాన్ని వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసిన వారందరికి మా జోహార్లని అర్ధవీడు ఎస్సై సుదర్శన్ కొనియాడారు. భవిష్యత్తులో పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని స్ఫూర్తిని నింపటమే పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్స వం జరుపుకోవడం ప్రధాన ఉద్దేశమని ఎస్సై సుదర్శన్ యాదవ్ తెలిపారు.

## పోలీసు అమరవీరులకు నివాళులు

### - కనిగిరిలో పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**కనిగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



పోలీసుల అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు హర్షించదగినవని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి పోలీసు స్టేషన్ ఆవరణలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వంలో పాల్గొని నివాలులర్పించారు. సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరామ్, కే.మాధవరావు, జి.కోటయ్య అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ ఖాజావలి ఆధ్వర్యంలో జరిగిన పోలీసుల, ఎన్‌సీసీ విద్యార్థుల కవాతుతో పాటు విద్యార్థినీ, విద్యార్థుల ర్యాలీ మానవహారం ప్రజలను ఆలోచింపజేసింది. సంఘ విద్రోహశక్తుల, తీవ్రవాత, ఉగ్రవాదులను ఎదుర్కొంటూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక భూమికి పోషిస్తారని ప్రజలకు అవగాహన పరిచారు. ర్యాలీని ఎమ్మెల్యే డాక్టర్ నరసింహారెడ్డి ప్రారంభించారు.



కనిగిరి పోలీసు స్టేషన్ నుండి పామూరు బస్టాండ్, ఒంగోలు బస్టాండ్, ఎమ్మెస్సార్ రోడ్డు నుంచి పురవీధుల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి సర్కిల్ పరిధిలోని ఏఎస్సైలు వై.రాజు, ఏ.భాస్కరరావు, హెడ్ కానిస్టేబుల్ జీబీ వీర్రాజు, రామచంద్రారెడ్డి, సయ్యద్ మహమ్మద్ భాష, రైటర్ పి.వెంకటరావు, కానిస్టేబుల్స్ కే.బాబుజి, కే.విజయ్, నాగేంద్ర, శోభన్, నాగేశ్వరరావు, నారాయణ, సత్య నాగేంద్ర, రమేష్, కృష్ణ, పి.నాగరాజు, బాల గురవయ్య, కాశీరాం, రవీంద్ర, శ్రీనివాసులు, రవికుమార్, ఎస్.బ్రహ్మయ్య, ఏ.శ్రీనివాసులు, సీహెచ్ రాజేష్, సీహెచ్ రమణ, ఎన్.ప్రవీణ్‌కుమార్, ఎస్కే సంధాని, కేటి నాయుడు, పీ.కర్ణ, బి.రవి, పవన్ కుమార్, హోంగార్డు, సీఎస్ సుబ్రహ్మణ్యం, వి.సునీల్, రామయ్య, చెన్నకేశవులు, సీతారాం, పెద్దన్న, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కి 207 అర్జీలు

### - ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే చర్యలు తప్పవు
### - ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



కనిగిరి మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధికారులు తప్పులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల నుంచి వినతులు సేకరించిన 15 రోజుల్లోపు సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజా దర్బార్‌లో 207 వినతులు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి భూ ఆక్రమణలు, ఒకరి భూమిన మరొకరికి మార్చడం వంటి వినతులు ఎక్కువగా వచ్చాయి. గ్రామాల్లో మౌలిక వసతుల కొరకు అంతర్గత రహదారులు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు తాగునీటి సరఫరా కోసం అర్జీలు అధికారులు స్వీకరించడం జరిగింది.



ఇతర శాఖల అధికారులకు వచ్చిన వినతులను స్వీకరించి రసీదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, డివిజన్ స్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొని వినతులు స్వీకరించారు.

## మహిళలు వ్యాపార రంగంలో ఎదగాలి

### - కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మహిళలు స్వశక్తితో వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని మున్సి పల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం పులి వెంకటరెడ్డి పార్కు వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహిళలు వారు ఇళ్ళ వద్ద తయారు చేసిన ఉత్పత్తులను నాణ్యమైన ఉత్పత్తులను అమ్మడమే కాకుండా చాలా తక్కువ ధరకు అమ్మకాలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ మహిళల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను, వస్తువులను కొనుగోలు చేయడం వలన వారిని ప్రోత్స హించిన వారు అవుతారన్నారు. వీరు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో ఓఎన్‌డీసీ ద్వారా కూడా అందించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల ఈ అర్బన్ మార్కెట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ రమణమ్మ, సీఎల్ ఆర్‌పీ దీపిన, టీడీపీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, రిజ్వాన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# జనసేనలోకి భారీగా చేరికలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21 : ప్రభాతవార్త :** జగ్గయ్యపేట ప్రాంతంలో తాను ఏపార్టీలోవున్నా వ్యక్తిగత ఇమేజ్‌తో కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ సొంత బలం కలిగివున్న మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను జిల్లాలో ఎక్కడికి వెళ్ళినా జనసేన పార్టీని బలోపేతం చేయటమే తొలి కర్తవ్యంగా సంపూర్ణంగా నిమగ్నమయ్యారు. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామచేసి జనసేన పార్టీలో చేరిన ఉదయభాను అనుభవాన్ని గమనించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించారు. పవన్ కళ్యాణ్ ఏ ఉద్దేశ్యంలో ఈపదవి ఇచ్చారో అదే ఉద్దేశం కలిగివున్న ఉదయభాను



జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్‌సిపి కేడర్‌ను విశేషంగా ఆకర్షిస్తూ జనసేనలోకి వందలాదిగా చేరుతున్న కార్యకర్తలను పార్టీ కండువాలతో స్వాగతిస్తున్నారు. ఈక్రమంలోనే ఇరువురు కౌన్సిలర్లు మినహా మిగిలిన వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్లనందరిని పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేనలోకి చేర్చుకున్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కొలగాని రాము, కాశీ అనురాధ, కాటగాని శివకుమారి, తన్నీరు నాగమణి, సాధుపాటి రాజు, పాకాలపాటి సుందరమ్మ, మోరే సరస్వతి, షేక్ సిరాజ్‌న్, పందుల రోశయ్య వీరితోపాటు కో–ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్‌బాబు, చైతన్యశర్మ జనసేనపార్టీలో గత మూడు రోజుల క్రితమే చేరారు. వైస్‌చైర్‌పర్సన్ పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కౌన్సిలర్ వట్టెం మనోహర్ ఇరువురు మాత్రమే మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష స్థానంలో మిగిలివున్నారు. కరి మింగిన వెలగపండు సామెతలా ఏనుగు మింగిన వెలగపండు తిరిగి అదే రూపంతో విసర్జితమైనా అది డొల్లే అనేది సామెత సారాంశం. అలాగే నియోజకవర్గంలోని వైఎస్ఆర్‌సిపికి వెన్నుదన్నుగా నిలిచే కేడర్‌ను అయస్కాంతంలా ఆకర్షిస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. జగ్గయ్యపేట పట్టణం, మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల కేంద్రాలతోపాటు ఆయా మండలాల పరిధిలోని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలను కూడా ఉదయభాను జనసేనలోకి ఆహ్వానించారు. మహిళా కార్యకర్తలు, నాయకీమణులు కూడా ఉదయభాను సతీమణి విమలాభాను ప్రోత్సాహంతో పెద్ద సంఖ్యలో ఉన్నపార్టీని వీడి జనసేనలో చేరుతున్న సంఘటనలు జనసేన పార్టీకి జవసత్వాలను మరింతగా వృద్ధి చేస్తున్నాయి. దీంతో ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఉదయభాను నివాసంలో జనసమూహాలు తగ్గిపోగా జనసేన పార్టీలో ఆయన చేరిన్పటి నుండి జగ్గయ్యపేట నియోజకవర్గం నుండే కాకుండా జిల్లాలోని పలు నియోజకవర్గాల నుండి కూడా కార్యకర్తలు, నేతలు తరలివస్తూ ఉదయభాను మంచి నిర్ణయం తీసుకున్నారంటూ అభినందిస్తున్నారు. కాగా తెలుగుదేశం పార్టీకి, జనసేన పార్టీకి జిల్లా అధ్యక్షులు ఇరువురు నెట్టెం రఘురామ్, ఉదయభాను జగ్గయ్యపేట వాసులు కావటం విశేషం. ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే కూటమిలోని పార్టీ కాబట్టి జనసేనకు కూడా ప్రభుత్వ యంత్రాంగంపై అజమాయిషీ ఉంటోంది. అదలావుంటే జనసేనలో చేరటం, పార్టీ జిల్లా అధ్యక్షునిగా నియామకం అవ్వటం కూడా అనూహ్యంగా జరిగిపోయాయి, కానీ జగ్గయ్యపేట ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను, శంకుస్థాపనలకు కూటమి నేత ఇంత వరకు హాజరుకాలేదు. ఆహ్వానం లేకా, లేక వీలు కాక, అదీకాకుంటే మరెందుకు ఉదయభాను పాల్గొనటం లేదనేది చర్చనీయాంశమయ్యింది. రాజకీయంగా ప్రధాన ప్రత్యర్థులుగా నాలుగు సార్లు తలబడిన శ్రీరాం రాజగోపాల్, ఉదయభాను ఇప్పుడు మైత్రి బంధంతో కలిసి పనిచేయాల్సి ఉండటం అనివార్యం మరి !!

# నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**గుంటూరు క్రైమ్, అక్టోబర్ 21,ప్రభాతవార్త :** గుంటూరులో మిర్చియార్డు ఉండడం వల్ల రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి రైతులు తమ మిర్చిబస్తాలను స్థానిక కోల్డ్ స్టోరేజీల్లో భద్రపరచుకుంటున్నారు.అలాంటి రైతుల బలహీనతలను అడ్డం పెట్టుకొని మిర్చి బస్తాలను కొందరు నిర్వాహకులు అమ్ముకున నకిలీ పేర్లతో బ్యాంకు రుణాలు తీసుకున్నారు.నష్టపోయిన రైతులు కన్నీరుపెట్టుకొని నా దగ్గరకు వచ్చినప్పుడు,వారి కష్టాన్ని చూసి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి ఆరుగాలం కష్టపడి పండించు కున్న పంటను,రైతులు కష్టాన్ని దోచుకున్న తీరుని చూసి వెంటనే స్పందించాం.ఆదేశాలకు స్పందిస్తూ కారకుల ఆస్తులను తక్షణమ డైనమిక్ అధికారులైన కలెక్టర్ నాగలక్ష్మీ,ఎస్పీ సతీష్‌కుమార్ సీజ్‌చేశారు.నిందితులకు సహాయం చేస్తే వాళ్ళు ఎలాంటి వారైనా




చర్యలు తీసుకుంటాం.గతంలో కోల్డ్ స్టోరేజీల్లో ఇలాంటి ఇబ్బందులు ఎదురైన సరే,రికవరీ చేయలేని పరిస్థితులున్నాయి.కానీ ఫస్ట్ టైం రైతులకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం స్పందించి రెండువారాలు గడిచేలోపే పరిహారం అందజేసింది.ఇలాంటి ఘటనలు గతంలో జరిగినప్పుడు తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా బాధ్యులు ఆస్పత్రిలో చేరడం,బయటకు వచ్చాక తప్పించుకోవడం రివాజుగా మారింది.ప్రస్తుత ఘటనలోను అదే పరిస్థితి జరగబోగా మేము స్పందించి చర్యలకు ఉపక్రమించడంతో రైతులకు న్యాయం జరిగింది.రూ.1.60కోట్లు రికవరీ చేసి రైతులకు అందజేస్తున్నాం రైతులను మోసం చేస్తే నష్టపరిస్తే అలాంటి వారు ఎక్కడ దాక్కున్నా సరే గుంటూరుకు తీసుకొచ్చి మరీ రికవరీ చేసా_ం.ఈ యావత్ ప్రణామానికి స్పందించిన డైనమిక్ కలెక్టర్ నాగలక్ష్మీ,ఎస్పీ సతీష్‌కుమార్ కి మాకృతజ్ఞతలు.కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు,జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,ఏడి మార్కెటింగ్ రాజబాబు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 21,ప్రభాతవార్త : పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా స్థానిక జిల్లాకోర్టు సర్కిల్ వద్ద నున్న అమరవీరుల స్థూపం దగ్గర జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,జిల్లా ఎ స్పీ సతీష్‌కుమార్, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్




నాగలక్ష్మి,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ స్మృతి పరేడ్‌కు హాజరై, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించు కుంటూ వారికి నివాళులర్పిస్తూ ఈరోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు.ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారు.జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ1959అక్టోబర్ 21న భారత్ చైనా సరిహద్దు లఢఖ్‌లోని హాట్‌స్ప్రింగ్ వద్ద పోలీసు పెట్రోలింగ్‌లో ఉనన 10మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లపై శత్రువుల దాడిచేయగా ధైర్యసాహసాలతో ప్రతిదాడి చేస్తూ పోరాడి వీరమరణం పొందారన్నారు.ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం చేసే త్యాగం మహోన్నతమైందన్నారు.వారు చేసినత్యాగాలను గుర్తించి,గౌరవించి,దేశవ్యాప్తంగా అమరవీరుల దినోత్సవం జరుపుకుంటూ అమరవీరులు శ్రద్ధాంజలి నిర్వహిస్తున్నా మన్నారు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారుల ధైర్యసాహసాలు దేశభక్తి,విధేయతలను మనం గుర్తుంచుకోవాల న్నారు.కార్యక్రమానంతరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 216మంది పోలీసులు పేర్లు అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జి.వి.రమణమూరి_ి చదివి వినిపించగా వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తూ 2నిమిషాలు మౌనం పాటించారు.అమరవీరుల కుటుంబాలకు వారికి జిల్లా కలెక్_టర్ నాగలక్ష్మి,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌లు నగదు పంపిణీచేశారు.

# కూటమి ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపీట

## -ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు క్రైమ్, అక్టోబర్ 21,ప్రభాతవార్త :** ఏపిలో మహిళల పక్షపాత ప్రభుత్వం ఉందని అంటే అదికేవలం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.సోమవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మహిళలకు పెద్దపీట వేస్తూ వస్తుందని,అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్థిలో సమాన హక్కు కల్పించారని,చట్టసభలో చోటు కల్పించారని గుర్తుచేశారు.ఆయన ఆశయ సాధనకోసం సీఎం చంద్రబాబు నాయుడు మహిళల సాధికారత కోసం డ్వాక్రా గ్రూప్‌లు ఏర్పాటుచేసి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు బాటలు వేశారని,దీపం పథకం కింద లక్షలాది మంది మహిళలకు గ్యాస్ సిలెండర్ కనెక్షన్‌లు ఇచ్చారన్నారు.2024ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ సిక్స్‌లో భాగమైన మహాశక్తి పథకం కింద సంవత్సరానికి 3గ్యాస్ సిలెండర్‌లను ఉచితంగా ఇవ్వబోతున్నామన్నారు.ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులని ప్రామాణికంగా తీసుకుంటే సుమారు 1.40లక్షల మంది లబ్దిదారులకు మేలు చేకూరుతుందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వానికి మహిళా ఎమ్మెల్యేగా తాను ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# కారుణ్య నియామక ఉత్తర్వులు

**గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 21,ప్రభాతవార్త :** దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి జరిగిన రిక్రూట్‌మెంట్ లో పోస్టింగ్ పొందిన ముగ్గురికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ నియామక ఉత్తర్వులు అందించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక డ్రైవ్ కింద ఎంపికైన దివ్యాంగులు



ముగ్గురిలో ఇద్దరికి ఆఫీసు సబార్డినేటుగా,ఒకరికి నైట్ వాచ్‌మన్‌గా జిల్లా పరిషత్ మరియు రోడ్లు మరియు భవనాల శాఖలో నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అందించారు.నిబంధనల మేరకు నెలరోజుల లోపు వారికి కేటాయించిన శాఖల్లో డ్యూటీ కి రిపోర్టు చేయాలని సంయుక్త కలెక్టర్ వారికి సూచించారు.కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి,ఎం.గంగరాజు,డిఆర్‌ఓ పెద్ది రోజా,జిల్లా విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త తదితరులు పాల్గొన్నారు.

# అతావుల్లా బాబా దర్బార్‌లో ఘనంగా గ్యార్వీ షరీఫ్

**ఎ కొండూరు, అక్టోబర్ 21, ప్రభాత'వార్త' :** ఎ. కొండూరు మండలం చీమలపాడు ఎ.ఎ.ఎం.టి.కె దర్బార్ బాబె–ఎ–బాగ్దాద్ షరీఫ్‌లో హుజూర్ హజరత్ సర్కార్ షేఖ్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జీలాని గౌసె ఆజం గౌస్‌పాక్ గ్యార్వీ షరీఫ్ వేడుకలను దర్బార్ పీఠాధిపతి నబీబుల్ ఔలియా అలుపెరుగని అన్నదాత హజరత్: ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా వారి ఆధ్యాత్మిక వారసుడు ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. గౌసెపాక్ గ్యార్వీ షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న మతపెద్దలు దర్గాలోని అతావుల్లా బాబా వారి దివ్య సన్నిధిలో పవిత్ర సుగంధం, పరిమళ ద్రవ్యాలతో కూడిన చాదర్‌ను సమర్పించి బాబావారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని, గౌసె పాక్‌జెండాల వద్ద దువా (వేడుకోలు) జరిపారు. హజరత్ గౌసె పాక్ ముహ్మద్ విశిష్టతను, మతపెద్దలు వివరించారు. అనంతరం వేలాది మంది భక్తులకు మహాదివ్య అన్న సమారాధన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం హజరత్ ఖాదర్ వలీబాబా దర్గాపీఠాధిపతి డాక్టర్ ఖలీల్ బాబు, ప్రముఖ వాస్తు శాస్త్ర నిపుణులు దైవజ్ఞ జాఫర్ సాదిఖ్, బాగ్దాది, తాజ్ ఖాదర్ బాబు, ఖాదర్ షా, అహ్మద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

**ఎ కొండూరు, అక్టోబర్ 21, ప్రభాత'వార్త' :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎ. కొండూరు మండలంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో బ్రోమో డయోలోన్ ఎలుకల మందును ఉపయోగించి సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మండల ఎ.ఓ. ఎస్.కె టిప్పుసుల్తాన్ తెలిపారు. రైతులు బ్రోమోడయోలోన్ ఎలుకల మందు కలిపిన ఎరను గ్రామ ఆర్.ఎస్.కె సిబ్బంది నుండి ఉచితంగా పొందవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎ.ఓ టిప్పుసుల్తాన్ కోరారు.

# మెట్రో క్యాష్‌అండ్ క్యారీ 2దశాబ్దాల వేడుకలు

**గుంటూరు, అక్టోబర్ 21, ప్రభాత'వార్త' :** ప్రముఖ సంఘటిత హోల్‌సేలర్, ఫుడ్ స్పెషలిస్ట్ అయిన మెట్రో క్యాష్ అండ్ క్యారీ, భారతదేశంలో తమ కార్యకలాపాలను విజయవంతంగా 21 సంవత్సరాలు పూర్తిచేసుకున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఈనెల 1నుండి నవంబర్ 3 వరకు మెట్రో ఫెస్టివ్ గిఫ్టను ప్రారంభించామని, దేశంలోని అన్ని మెట్రో హోల్‌సేల్ దుకాణాల్లో అందుబాటులో వుంచామన్నారు. ఈవేడుకల్లో ప్రత్యేక పండుగ బహుమతుల ఆఫర్లతోపాటు ప్రత్యేకమైన బహుమతి ఆఫర్లు, డీల్‌లను మెట్రో వెబ్‌సైట్, మెట్రో హోల్‌సేల్ యాప్‌లో కూడా పొందవచ్చన్నారు.

# దుర్మార్గపు కూటమి ప్రభుత్వాన్ని అంతంచేద్దాం

**బాపట్ల, అక్టోబర్21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతుందని దానిని అంతం చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని బాపట్ల జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర మాజీ మంత్రి మెరుగ నాగార్జున అన్నారు.సోమవారం స్థానిక ఎమ్మెసార్ కళ్యాణమండపంలో వైసిపి బాపట్ల జిల్లా అధ్యక్షులుగా మెరుగ నాగార్జున ప్రమాణ స్వీకారాన్ని వైసిపి కార్యకర్తల మద్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతుందని నాలుగు నెలలకే కూటమి ప్రభుత్వంలో ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని విమర్శించారు.కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవరూ నిరుస్తాహం చెందకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పులను బహిర్గతంగా ఎత్తిచూపాలన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నియంతృత్వ పోకడలతో పాలన సాగిస్తుందని రాష్ట్రంలో వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులు,దాడులు,హత్యలు కూటమి ప్రభుత్వంలో పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న రోజులలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి మరల తిరగి రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.వైసిపి కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై చట్టపరంగా ఎదుర్కొందామని అన్నారు.ప్రమాణస్వీకారానికి విచ్చేస్తున్న వైసిపి నాయకుల ఫ్లెక్సిలను స్థానిక అధికారులు తొలగించడం మంచిపద్ధతికాదని ప్రతి ఒక్క అధికారి గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు.అదే విధంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ టిడిపి నాయకులు చెస్తున్న అరాచకాలకు ప్రజా కోర్టులో రానున్న రోజులలో తగిన ముల్యం



చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.మెనిఫెస్టోలో సూపర్ సిక్స్‌లో కనీసం ఒక సిక్స్ కూడా అమలు చేయలేకపోయారని విమర్శించారు.కేసులకు వైసిపి నాయకులు బయపడే రోజులు పోయాయని పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి భవిష్యత్‌లో గుర్తింపు ఉంటుందన్నారు.పార్టీ పరంగా నాయకులు,కార్యకర్తలు సమైఖ్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు చీరాల ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్ బాబు,ఎమ్మెల్సీ లెళ్ల అప్పిరెడ్డి,ఎమ్మెల్సీ మాధవరావు,వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు,దర్శిఎమ్మెల్యే బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బుచేపల్లి వెంకాయమ్మ,రాష్ట్ర కార్యదర్శి గాదె మదుసుధన్ రెడ్డి,అద్దంకి ఇన్‌ఛార్జ్ హనిమిరెడ్డి,బత్తుల బ్రహ్మానంద రెడ్డి,వైసిపి నాయకులు కాగిత సుధీర్‌బాబు,కొకి రాఘవరెడ్డి,కొక్కిలిగడ్డ చెంచయ్య,జోగి రాజా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా ప్రజా సమస్యల ప్రజావేదిక

**కారంపూడి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** అధికారుల సమన్వయంతో ప్రతి సోమవారం తహశీల్దారు కార్యాలయంలో జరుగుతున్న ప్రజాసమస్యల వేదిక మొక్కుబడిగా జరుగుతోంది. తహశీల్దారు



ప్రసాద్, మండల విస్తరణ అధికారి సత్యప్రసాద్‌లు మాట్లాడారు. మండలంలో వివిధ శాఖల అధికారులు ఉన్నప్పటికి అధికారులు ఎవరు సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యలను తెలిపి పరిష్కారం కోసం ప్రజావేదికకు వస్తారు. కానీ ప్రజావేదికలో అధికారులు ఎవరూ లేకపోవడం, కార్యాలయం ముందు ప్రజలు పడిగాపులు కాశారు. ఉన్నతాధికారులు కూడా అధికారులపై ఎలాంటి నిఘా ఏర్పాటు చేయకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు అంటున్నారు.

# రూ.37లక్షల నగదును చోరి చేసిన పనిమనిషి

**మంగళగిరి,అక్టోబర్ 21,ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు బైపాస్ పక్కన గల మిడ్ వ్యాలీ సిటిలో ఓ డాక్టర్ ఇంట్లో చెంగపు వెంకటరమణ అనే మహిళ పనిమనిషిగా చేరి సుమారు రూ.37లక్షల నగదు, ఒక డైమండ్ నల్లపూసల గొలుసును చోరీ చేసింది.కాగా ఈ ఏడాది జూలై నెల నుండి దశలవారీగా కొద్ది మొత్తంలో నగదు దొంగిలిస్తున్న పనిమనిషి చేతివాటానికి డైమండ్ నల్లపూసల గొలుసు చెక్ పెట్టింది.సదరు చోరీ ఫిర్యాదుపై మంగళగిరి రూరల్ పోలీసులు దర్యాప్తు



చేసి నిందితులను అరెస్టు చేశారు.నిందితులు దొంగిలించిన నగదు,చోరి నగదుతో కొనుగోలు చేసిన వస్తువులను రికవరీ చేసి మీడియాకు ప్రదర్శించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మురళీకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి చోరీ ఘటనకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.సమావేశంలో మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావు,ఎస్సై వెంకట్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నారైలో విజయవంతంగా 300కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు

**మంగళగిరి,అక్టోబర్ 21,ప్రభాతవార్త :** రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికంగా ఎన్నారై మెడికల్ కళాశాల్లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయని నె ఫ్రాలజీ వైద్యులు డాక్టర్




వరప్రసాద్,యూరాలాజి వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఈ శస్త్ర చికిత్స పేదలకు ఉచితంగానే అందిస్తున్నామన్నారు.ఇప్పటివరకు 302కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స లు పూర్తయ్యాయని డాక్టర్లు ఘనతను అభినందిస్తూ నేటి విజయం ఒక మైలురాయిగా గుర్తించబడుతుందని ఇందులోపాల్గొన్న వైద్య బృందానికి ఇతర ఆరోగ్య సిబ్బందికి హృదయ పూర్వక అభినందనలు ,శుభాకాంక్షలును అడ్మినిస్ట్రేటర్ మండల విష్ణువర్ధన్‌రావు,అన్నారు.కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీ,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రభోద్ డిప్యూటి మెడికల్‌సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్‌చౌదరి,ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వేంకటేశ్వరరావు,వివిధ విభాగాధిపతులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు రైతు బజార్ ప్రారంభం

**బాపట్ల, అక్టోబర్21,ప్రభాతవార్త::** రైతుబజార్‌ను బాపట్ల పట్టణంలో కూరగాయల మార్కెట్ సమీపంలో ప్రారంభిస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె రమేష్ అన్నారు. సోమవారం పట్టణంలో రైతు బజార్ ను మున్సిపల్ కమీషనర్ జి రఘునాథ్ రెడ్డితో కలిసి ఆయన పరిశీ లించారు.ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ రైతులు స్వయం గా పండించిన పంటలను వినియోగ దారులకు అందించేవిధంగా రైతు బజార్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.రైతు బజార్‌లో తక్కువ ధరకు వినియోగదారులకు అవసరమైన పండ్లు,కాయకూరలు విక్రయించటం




జరుగుతుంద న్నారు.రైతు బజార్‌లో రూమ్‌లు కావల్సిన వారు ఆధర్ కార్డుతో స్ధానిక మున్సిపల్ కమీషనర్‌ను సంప్రదించాలన్నారు.అత్యంత మోడల్‌గా రైతు బజార్‌ను తీర్చిదిద్దామని దినిని రైతులంతా సద్వినియోగం చేసుకొని పండించిన పంటలకు మద్దతు ధర పొందాలని అదే విధంగా వినియోగదారులు కూడ తక్కువ ధరకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసే విధంగా రైతు బజార్‌ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ షేక్ జబార్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి పరిష్కరించాలి

**గుంటూరు సిటీ, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సి.హెచ్.ఓబులేసు అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌ను ఆయా విభాగాధిపతులు పరిశీలించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియజేయాలన్నారు. సమస్య పరిష్కారం ముందు, తర్వాత ఫోటోలు జత చేయాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 29 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజనీరింగ్ విభాగం – 9, రెవిన్యూ విభాగం – 2, ప్రజారోగ్య విభాగం – 5, అకౌంట్స్ విభాగం–1, ఉపా సెల్ కి సంబంధించి 1 ఫిర్యాదు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు సి.హెచ్.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, సిపి రాంబాబు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, మేనేజర్ ప్రసాద్, టిపి సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డిసిపిలు, ఆర్ఓలు, యస్.యస్.లు, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

# ఎరువులు, పురుగుమందుల దుకానాలలో తనిఖీ

**నకరికల్లు, అక్టోబరు 21 ప్రభాతవార్త :** నరసరావుపేటలోని ఎరువులు, పురుగుమందుల షాపులలో సోమవారం ఏడిఏ పి మస్తానమ్మ,ఏఓ వి నరేంద్రబాబుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎరువుల స్టాక్ రిజిస్టర్స్, బిల్లు పుస్తకాలు, ఇన్వాయిస్ కాపీలను, ఎరువుల స్టాక్‌ను పరిశీలించారు. షాపుల యాజమానులకు ఏడిఏ మస్తానమ్మ పలు సూచనలు చేసారు. స్టాక్ బోర్డు, ప్రైస్ బోర్డును రైతులకు కనిపించే విధంగా షాపులలో ప్రదర్శన ఉంచాలని తెలిపారు. ఎంఆర్‌పిల ధరలకు మించి అమ్మితే కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. రైతు సోదరులు కొనుగోలు చేసిన వాటికి తప్పకుండా బిల్లులు తీసుకోవాలని సూచించారు. ఎరువుల డీలర్లు ఈ పాస్ మిషన్ సహాయంతో రైతులకు ఎరువులు విక్రయించాలని తెలిపారు. మండలంలో ఆర్ఎస్‌కె, జిడిసిఎంఎస్, పిఎసిఎస్, ప్రైవేట్ ఎరువుల డీలర్లు నందు ఎరువులను రైతులందరికీ అందుబాటులో ఉంచటం జరుగుతుందని ఏడిఏ మస్తానమ్మ తెలిపారు.

# ప్రోటోకాల్ పాటించటం లేదని జిల్లా కలెక్టర్‌కు ప్రజాప్రతినిధుల ఫిర్యాదు

**నకరికల్లు, అక్టోబరు 21 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో జెడ్‌పిటీసీలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు తదితర ప్రజాప్రతినిధులకు అధికారులుప్రోటోకాల్ పాటించటం లేదని జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబుకు సోమవారం ఫిర్యాదు చేసారు. జెడ్‌పిటీసీలు పిల్లి ఓబుల్‌రెడ్డి, జె శివ యాదవ్, డి సునీత లక్ష్మి, ఎం సుబ్బాయమ్మ, జి నాగమణిలు ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులుగాకొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు మాకు ఆహ్వానం అందటం లేదన్నారు. అభివృద్ధి శిలాఫలకాలపైన పేర్లు వేయటంలేదన్నారు. ఇది రాజ్యాంగాన్ని అగౌరవపరచటం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని తెలిపారు. రాజ్యాంగ ప్రతినిధిగా జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్‌గా ఉన్న వారు తమ హక్కులను, గౌరవం కాపాడాలని జెడ్‌పిటీసీలు ఈసందర్భంగా కోరారు.

# ఏబివిపి నూతన కార్యవర్గం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 21,ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 2024–25సంవత్సరానికి సంబంధించిన నూతన కమిటీని ప్రకటించారు.యూనివర్సిటీ ఇన్‌చార్జీగా చింతల మోహనరావు, ప్రెసిడెంట్ గా ఎడిబెల్లి సాయిచంద్రిక, సెక్రటరీగా వంశీ,వైస్‌ప్రెసిడెంట్‌గా హేమంత రామ్, మణికంఠ, యుగంధర్, జాయింట్ సెక్రటరీలుగా అంబటి వేదశ్రీ, గంగాధర్,వాసులను ఎంపిక చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఏబివిపి



రాష్ట్ర సహ సంఘటన కార్యదర్శి సుబ్బరాజు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తు రాబోయే రోజుల్లో విద్యార్థి సమస్యలపై విద్యార్థి పరిషత్ బలమైన గొంతుని వినిపించాలని కోరారు.

